PRESS RELEASE.
Date. 10.12.2018.

హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ గోడ పత్రిక ను సచివాలయంలో విడుదల చేసిన పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం.

హైదరాబాద్ బుక్ ఫెయిర్ కు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. పుస్తక పండుగ కు హైదరాబాద్ నగరం వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు.

పుస్తక పఠనం వల్ల మనిషి జ్ఞానాన్ని పొందుతారని, పుస్తకాన్ని నమ్మినవారు జీవితంలో ఎప్పటికి చెడిపోరన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో పలు అంతర్జాతీయ , జాతీయ స్థాయి బుక్ పబ్లిషర్స్ పాల్గొంటారన్నారు. హైదరాబాద్ నగరం విజ్ఞాన ఖని గా నిలువనుందన్నారు.

మంచి పుస్తకం చదవడం వల్ల లక్షలాదిమంది మెదడులో కదలిక ప్రారంభం అవుతుందన్నారు బుర్రా వెంకటేశం.

ఈనెల 15 నుండి 25 వరకు NTR స్టేడియంలో  జరుగుతున్న పుస్తక ప్రదర్శనలో పిల్లలు, పెద్దలు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గత సంవత్సరం నిర్వహించిన హైదరాబాద్ బుక్ ఫెయిర్ కు 10 లక్షల మంది పాల్గొన్నారని వెల్లడించారు. దేశంలోనే Colkatta, Jaipur బుక్ ఫెయిర్ తరువాత హైదరాబాద్ బుక్ ఫెయిర్ అతిపెద్ద బుక్ ఫెయిర్ గా నిలిచిందన్నారు బుర్రా వెంకటేశం.

ఈ కార్యక్రమంలో బి సి కమిషన్ సభ్యులు జూలూరి గౌరీశంకర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ప్రముఖ కవి యాకుబ్, బుక్ ఫెయిర్ కార్యదర్శి చంద్రమోహన్ పాల్గొన్నారు.